Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:10(4), October, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

# సాహిత్య అధ్యయనంలో కర్నూలు జిల్లా-సంస్కృతి విశేషాలు

## (Sahitya Adyayanamlo Kurnool Jilla Samskruthi Viseshalu)

**[1]Dr. Marke Poloneyes and [2]S Rakesh**
[1]Assistant Professor, Head, Department of Telugu & Principal
University P.G Centre Kollapur, Palamuru University Mahabubnagar, Telangana
[2]Junior Lecturer in Telugu, Government Junior College Boys Mahabubnagar,Mahabubnagar District, Telangana, India

***వ్యాస సంగ్రహం :-*** కర్నూలు జిల్లాకు ఎన్నో శతాబ్దాల నుంచీ విశ్లేషించుకోదగిన గొప్ప చరిత్ర,సంస్కృత, సాహిత్యము ఉన్నాయి.జిల్లా కేంద్రమైన కర్నూలుకు కూడా చరిత్ర,సంస్కృత,సాహిత్యంలో స్థానం కల్గిఉంది. చారిత్రాత్మక కట్టడాలు, శాసనాలు, కావ్యప్రబంధాలతో కర్నూలు పేరు ప్రస్తావించబడింది. అశోకుడి కాలం నుండి ఆధునిక యుగం దాకా వివిధ కాలాలలో వేయబడిన శిలాశాసనాలలో కర్నూలు పేరు కందనవోలు,కందెనవోలు,స్కందనప్రోలు,కల్ గోర్, ఖమ్మర్ నగర్, గగన్ పూర్ అనే పేర్లు వ్యవహారికంలో ఉన్నట్లుగా చారిత్రాత్మక ఆధారాలు శిలాశాసనాలను బట్టి తెలుస్తుంది.17వ శతాబ్దానికి చెందిన బిజ్జలు తిమ్మభూపాలుడుని అనర్ఘరాఘువం అనే ప్రౌడప్రబంధంలో దర్శిస్తున్న పద్యంలో కర్నూలు ప్రస్తావన ఉంది.18వ శతాబ్దంలో మాచవరం పాపనాత్యుడు రచించిన నందవర చరిత్రలో ‘అందమై విలసిల్లు కందవోలుసీమ’ అని చెప్పాడు. జ్యోతిర్లింగాలలో ఒక దిన్యమైన శైవక్షేత్రముగా శ్రీశైలం కర్నూలు జిల్లాకు ప్రాచీన తీర్థక్షేతంగా నిలిపింది. నరసింహుని నవరూపాలకు ఆహోబిలక్షేత్రం ప్రసిద్ధమైనది. భగవత్ సాధన, లోక కళ్యాణం, ప్రజా కళ్యాణమే ధ్యేయంగా,పరమేశ్వర సన్నిధానమే సర్వస్వమనే సిద్ధాంతాన్ని ప్రచారం చేసిన మహా తపస్వి గురురాయలు గురురాఘువేంద్రస్వామి పుణ్యస్థలం కల్గినది కర్నూలు జిల్లా,మహాసిద్ద యోగిని మహాయోగి లక్ష్మమ్మ వెలసిన జిల్లాగా ఇలాంటి ఎన్నో విషయాలతో చరిత్రకి,సంస్కృతికి కర్నూలు జిల్లా నిలయం.అందుకే ప్రముఖ చరిత్రకారుడు ఎం.వి.కృష్ణమూర్తి కర్నూలు జిల్లా సకల అవశేషాలకు సంబంధించిన ఒక భాండాగారము వంటిది అని ఆంధ్రప్రదేశ్ చరిత్ర పుస్తకంలో పేర్కొన్నాడు.సంగీత వాగ్గేయ కారులైన శ్రీ త్యాగరాజు పూర్వీకులు నడయాడిన ప్రాంతం. స్వతంత్ర సంగ్రహంలో గాంధీజీతో పాటు క్విట్ ఇండియా,వ్యష్టి సత్యాగ్రహ ఉద్యమాల్లో నడిచిన ఆర్.కె.రాం,గాడిచర్ల హరిసర్వోత్తమరావు, సర్దార్ అమరావతమ్మ,ఉయ్యాలవాడ వీరనరసింహారెడ్డి వంటి త్యాగవీరులకు జన్మనిచ్చిన భూమి కర్నూలుజిల్లా,తుంగభద్ర,కృష్ణానది,వాటి ఉపనదులు హగరి,కుందేరు,సగిలేరులు ప్రవహించే భౌగోళిక స్వరూపం కలిగినది.ఎంతో ప్రసిద్ధి పొందిన నల్లమల అడవులకు నిలయంగా కర్నూలు జిల్లా పేరు గాంచినది.ఈ ప్రాంతంలో పుట్టిన, పెరిగిన, తుదిశ్వాస విడిచిన ప్రతి మనిషి త్యాగాలకు మారుపేరు. అతిధులను గౌరవించడము ఈ నేలకు, ఈ ప్రాంతంలో ప్రవహించే నీరు,గాలిని స్వీకరించిన ప్రతి మనిషి నరనరాల్లో జీర్ణించుకుని ఉంటుంది.ఇంత అమూల్యమైన నిధిలాంటి చరిత్ర,సంస్కృతి,సాంప్రదాయం,సాహిత్యాలను పరిశోదించవలసిన ఆవశ్యకత ఉంది. కాబట్టి ద్రవిడ భాషా కుటుంబాల లోని విభిన్న భాషా కుటుంబాల వలన అనేక రకాలైన సంస్కృతులు ఉండం అందులో తెలుగు భాషా కుటుంబం నుండి ఒక ప్రత్యేకమైన భౌగోళిక

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:10(4), October, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

సరిహద్దులను కల్గిండే ప్రజానికానికి ఉండే చరిత్ర,సంస్కృతి,సాహిత్యమును తెలియజేయడమే ఈ వ్యాసాంశము యొక్క ముఖ్య ఉద్దేశం.

***కీలక పదాలు:-*** కర్నూలు జిల్లా, చరిత్ర, సంస్కృత, సాహిత్యం, సమాజిక జీవనం, జానపదకళలు, రాజకీయాంశాలు, వ్యవసాయం, వృత్తులు, భాష.

***ఉపోద్ఘాతం:-*** విభిన్న సంస్కృతులకు నిలయం మన భారతదేశం.సువిశాల విస్తీర్ణం గల భారతదేశంలో విభిన్న భౌగోళిక,సాంస్కృతిక,చారిత్రక,రాజకీయ,వాతావరణ,భాషలు,సాంప్రదాయాలు కనబడతాయి. ఒక్కొక్క ప్రాంతానికి ఒక్కో రకమైన ప్రత్యేకతలు ఉంటాయి. అందుకే భారతదేశం భాషా కుటుంబాలను వివిద రకాలు విభజించారు. అందులో ద్రవిడ భాషా కుటుంబం దక్షిణభారత దేశంలో తెలుగు, తమిళం, కన్నడం, మళయాలంనకు చెందినది. ఈ ద్రవిడ భాష కుటుంబంలో తెలుగు భాష సంస్కృతి, సాంప్రదాయాలు విభిన్నంగా ఉంటాయి. తెలుగు భాషలోని మాండలికాలలో వేరు వేరుగా ఉండడంతో □□□□□□□ వ్యత్యాసం కూడా భిన్నమైనది. దక్షిణ మండలానికి చెందిన రాయసీము మాండలికంలో కర్నూలు జిల్లా ప్రాంతంలో కూడా వ్యత్యాసం కనబడుతుంది. స్థానికత,ప్రాంతీయత అనేది మాండలిక వ్యత్యాసంకు కారణం. స్థానికమైన భౌగోళిక, సామాజిక, చారిత్రక, రాజకీయ, సాహిత్య, అంశాలే సంస్కృతికి బలాన్ని చేకూరుస్తాయి. నిర్దిష్టమైన ప్రాంతంలోని ఈ సాంస్కృతిక అంశాలను విశ్లేషించ వలసిన ఆవశ్యకత ఉంటుంది. కర్నూలు జిల్లా ప్రాంత చారిత్రక,సాంస్కృతిక అంశాలను విశ్లేషించడము వలన ప్రాంతీయంగా ఉండే వాస్తవాలు,విలువలు, ప్రఖ్యాతలు నేటి ఆధునిక ప్రపంచానికి తెలుస్తుంది.ప్రాంతీయంగా ఉండే నాగరిక అంశాలను ప్రపంచీకరణ సమాజంలోకి అందిస్తే ఒక ప్రాంతం, జాతి, భాష, సమాజంనకు గుర్తింపు లభిస్తుంది.

**సంస్కృతి:-** కాలం కాగితంపై ఒక జాతి కలిసికట్టుగా చేసే సంతకం. ఒకతరం మరొక తరానికి అందించే జీవన సందేశం ఉన్నతమైన విలువలలో పుట్టి ఉదాంతమైన సాగరసంఘమానికి నిత్యం పరితపిస్తూ ఉంటుంది సంస్కృతికి భాషే పునాది సంస్కృతిని విస్మరించిన వారికి భవిష్యత్ లేనట్లే అని తెలియజేసేది. భాషను కాదంటే సంస్కృతిని కాదనట్టే సకల ఆచార, వ్యవహారాల,జీవన విలువల సమ్మేళనమే సంస్కృతి జాతి చారిత్రక పునాదులనులనే పాఠాలను నిత్యం మనం చేసుకుంటూ వర్తమాన విషయాలను కైవసం చేసుకుంటూ ఉన్నతమైన ఆశయాలతో విలువంచే భవిష్యత్ కార్య చరణను రూపొందించుకోవడానికి సంస్కృతి సహకరిస్తుంది.జాతి మాట్లాల్లో బాషలోనూ,సంగీతం,సాహిత్యం, నృత్యం, నాటకం, చిత్రలేఖనం మొదలగు కళారూపాల్లో కట్టు,బొట్టు,పలకరింపు,ఆదరణ వంటి సాంప్రదాయక, ఆచార వ్యవ హారాల్లోనూ, సంస్కృతి ప్రతిబించిస్తుంది. తరతరాలుగా జాతి పరంగా వస్తున్న వారసత్వాన్ని, ఆలోచనల్ని, ఆశయాలను, ఆదర్శలను తనలో ప్రతిఫలిస్తుంది. సంస్కృతి సాగిపోయే ప్రవాహం లాంటిది, మారుతున్న కాలంలో పాత విషయాలను తనలో దాచుకొని, కొత్త విషయాలను వ్యక్తపరుస్తూ భిన్నరుచులు,అభిరుచులు,అభిప్రాయాల సమాహారమే సంస్కృతి.

**కర్నూలు జిల్లా చరిత:-** కర్నూలు జిల్లా వైశాల్యములో 1,74,658 చ.కి.మీటర్లలో 2011 జనాభా లెక్కల ప్రకారం 40,53,463 మంది జానాభాతో, తూర్పున ప్రకాశం జిల్లా, ఉత్తరాన తెలంగాణ రాష్ట్రం, పశ్చిమాన కర్ణాటక రాష్ట్రం, దక్షిణాన


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:10(4), October, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


అనంతపురం,కడప జిల్లాలు సరిహద్దుగా కలవు. తూర్పున నల్లమల, ఎర్రమలలు కల్గిన కనుమలతో పవిత్రమైన శ్రీశైలం, అహోబిలం, మహానంది క్షేత్రాలతో ప్రసిద్ధి పొందినది. కృష్ణా, తుంగభద్ర, కుందునది, హంద్రినది, హగరి నదులతో నాగరికతను నిర్మించున్న ప్రాంతం. విజయనగర రాజులు, నవాబులు, చోళులు, పల్లవులు, శాత వాహనులు,పరిపాలించ బడినది. ఆది మానవులకు అన్నవాళ్ళు గలది, సహజ సిద్ధంగా వెలసి బెలూం గుహలకు నిలయంగా ఉన్న ప్రాంతం. ప్రాచీన,నవీన,తామ్ర,ఇనుప యుగాలలో అనేక రకాలైన పనిముట్లకు రూపాన్ని అందించిన ప్రదేశం. మౌర్యులు, ఆశోకుడు,కాకతీయులు,రెడ్డి రాజుల కాలాల్లో వేయించిన శిలా శాసనాలు నేటి నాగరికతకు ఆనవాళ్ళు కలినది కర్నూలు జిల్లా చరిత్ర.

**కర్నూలు జిల్లా సంస్కృతి:-** కర్నూలులో అనుసరించే సంప్రదాయాలు మరియు ఆచారాలు ఆంధ్రప్రదేశ్‌లోని ఇతర ప్రాంతాల మాదిరిగానే ఉన్నప్పటికి కొన్ని సాంప్రదాయాలు భిన్నంగా ఉన్నాయి. ఇక్కడ మూడు ప్రధాన మతాల సంప్రదాయాలు మరియు తత్వాలు, అనగా హిందూ మతం, ఇస్లాం మరియు క్రైస్తవ మతం, మధ్యయుగ బౌద్ధమతంలోని కొన్ని అంశాలను కలిగి ఉన్న ఒక ప్రత్యేకమైన మిశ్రమం. తెలుగు ప్రాచీన భాష మరియు గొప్ప సాహిత్య చరిత్రను కలిగి ఉంది. నన్నయ, తిక్కన, యర్రాప్రగడ, శ్రీనాథ, పోతన,మొల్ల,తరికొండ వెం□మాంబ రచించిన ప్రసిద్ధ రచనలు కొన్ని తెలుగు సంగీత భాషగా ప్రసిద్ధి చెందింది.కర్నాటక సంగీతానికి చెందిన ఇద్దరు ప్రముఖ స్వరకర్తలు అన్నమాచార్య మరియు త్యాగరాజులు తమ సంగీతాన్ని ఎక్కువగా తెలుగును ఉపయోగించి స్వరపరిచారు.కూచిపూడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంప్రదాయ నృత్య రూపం, అయితే ఈ ప్రాంతం వీరనాట్యం,బుట్ట బొమ్మలు,డప్పు,తప్పెట గుళ్ళు, ధింసా మరియు కోలాట్టం వంటి ఇతర నృత్య రూపాలకు కూడా ప్రసిద్ధి చెందింది. హరికథ లేదా కథా కాలక్షేపం అనేది మతపరమైన ఇతివృత్తాన్ని అన్వేషించే కథాకథనం. హరికథ సాధారణంగా ఒక సాధువు జీవితం లేదా భారతీయ ఇతిహాసంలోని కథ ఆధారంగా ఈ ప్రాంతంలో ఉద్భవించింది.హంపయ్య పున్నమి రోజున చిన్నహోత్తూరు తన్నుల ఉత్సవం, కైరుప్పలలో పిడకల సమరం, మద్దికెరలో గుర్రాల పారువేట ఉత్సవం, సంతేకుళ్ళూరులో హోలీ రోజు రథీమన్మధుల ఉత్సవం,దసరా సందర్భంగా జరిగే బన్ని పండుగ కర్నూలు జిల్లా ప్రత్యేకమైన సంస్కృతికి,సాంప్రదాయాలకు నిదర్శనంగా కనిపిస్తాయి.

**పుణ్యక్షేత్రాలు:-** పురాణ, ఇతిహాసాల కాలం నాటి పుణ్యక్షేత్రాలకు □□□□□□□□ కల్గిఉన్నది. రామాయణం, మహా భారతం కాలాల నుండి పూజలందుకొన్న శ్రీశైలం, కలియుగాంతమును రంకె వేస్తానని కాలజ్ఞానం చెప్పబడిన యాగంటి బసవేశ్వరుడు, అహోబిలం లక్ష్మీనరసింహస్వామి, గురురాయలు గురురాఘవేంద్రుడు,ఉరుకుంద ఈరన్న, కాల్వ బుగ్గ రామేశ్వరస్వామి కొలువై ఉన్న ప్రత్యేకమైన భూబాగం కర్నూలు జిల్లా. నదవరం చౌడేశ్వరీదేవి, అలంపురం జోగులాంబ, నాగలాపురం సుంకులమ్మ, మహాయోగి లక్ష్మమ్మఅవ్వ, వెంకాయపల్లె ఎల్లమ్మతల్లి వంటి అమ్మవార్లు కొలువైన చరిత్ర కలిగినది. కృష్ణా,తుంగభద్ర నదుల సంగమ తీరంలో వెలసిన సంగమేశ్వర ఆలయం దేవతల పుణ్య స్నానములకు సంగమం అపురూపమైన శిల్పకళా వైభవానికి, చరిత్రకి ఆధారమైనది బీజపూర్ సుల్తాన్ కాలం నాటి దక్షిణ భారత దేశంలోనే మొట్టమొదటి పెద్ద మసీదుగా వైభవాన్ని గడించినది అదోని జామియా మసీదు. మద్రాసు ప్రాచ్యలిఖిత గ్రంధాలయంలో లభించిన ఆధారంగా చోళుల కాలం నాటి వెయ్యి సంవత్సరాల

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:10(4), October, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

చరిత్ర కలిగిన దేవాలయం గోరంట్ల శ్రీలక్ష్మి మాధవస్వామి ఆలయం, వ్యాస రాయతీర్థులు తపస్సుకు మెచ్చి తానే స్వయంగా స్వయంభూగా వెలసిన రణ మండల ఆంజనేయస్వామి, నల్లమల కొండల్లో ప్రకృతి ఓంకారనాదంతో వెలసిన ఓంకారేశ్వర స్వామి క్షేత్రం వంటి పవిత్ర పుణ్యక్షేకాలతో నిండుకుండలా పుణ్యక్షేత్రాలతో నిండిన ప్రదేశం.

**సాంప్రదాయ ఆచారాలు:-** ప్రాంతీయ వైవిధ్యత వలన కర్నూలు జిల్లాలోఆచార సంప్రదాయాలు మిగతా ప్రాంతాల కంటే కొన్నింటిలో మాత్రమే బిన్నంగా ఉంటాయి, దసరా పండుగనాడు కర్నూలు జిల్లాలలో ప్రత్యేకమైనవి,తెలుగు రాష్ట్రాలు కర్ణాటక,రాష్ట్రాలు ఎంతో ఆసక్తి కరంగా,ఉద్వేగానికి గురిచేసే ఉత్సవం బన్ని ఉత్సవం. కర్నూలు జిల్లా, ఆలూరు మండల పరిదిలో కొత్తకోట, నెరణికి, నెరణికి తాండ, ప్రాంతముల మధ్య వెలసిన మాళమల్లేశ్వరుని ఉత్సవంలో బన్ని ఉత్సవం ప్రసిద్ధమైనది. దీన్ని ఉత్సవానికి నాగరికులంతా కర్రల సమరంగా పిలుస్తారు. మాళమల్లేశ్వరునికి మల్లాసురుడు మధ్య జరిగి మాట ఒప్పందం ప్రకారం ఒక్క చుక్క రకాతార్పణ కోసం ఈ బన్ని ఉత్సవంతో పాటు రక్తపడి దగ్గర రక్తతర్పణం సమర్పించడం ప్రత్యేకత,పల్లకిలో ఉత్సవమూర్తలను దక్కించు కోవడం కోసం చుట్టు పక్కల ఉండి కొన్ని గ్రామాలు ఈ బన్ని ఉత్సవంలో పోటీ పడతాయి. కర్నూలు జిల్లా ఆదోని మండల పరిధిలోని పిడకల సమరం, కారుమంచి గ్రామంలో గ్రామప్రజలు వదువు వైపు సగం గ్రామం,వరుడి వైపు సగభాగంగా గ్రామస్థులు విడిపోయి పీడకలతో ఒకరిపై ఒకరు విసురుకొని ఈ ఉత్సవాన్ని జరుపుకుంటారు.ఈ సాంప్రదాయం పూర్వం నుండి వస్తున్నది.పార్వతి పరమేశ్వరు వివాహంలో చిన్నమనమనస్పర్థలకు దారితీయడంతో ఈ పిడకల సమరం జరుపుకుంటారు. సంతేకుళూరులో హోలీ పండుగ రెండు రోజుల పాటు జరిగే 'రథీమన్మథుని' ఉత్సవంలో గ్రామస్థులంతా తమ మొక్కుబడిగా పురుషులు మాత్రమే స్త్రీల వేషం దరించి,పూర్ణకుంబాలతో ఊరేగింపులుగా వెళ్ళి దేవాలయలంలో తమ మొక్కుబడిలు సమర్పించుకోవడం వలన తమ కోర్కెలు నెరవేరతాయనే నమ్మకంతో పూర్వకాలం నుండి విచిత్రమైన ఆచారంతో ఉత్సవం జరుపుకుంటారు. మద్దికెర గ్రామంలో గుర్రాల పందేలతో "గుర్రాల పారువేట" ఉత్సవం జరుగుతుంది. గ్రామంలో రాజవంశీకులు తమ పూర్వికులు గ్రామానికి 3కిలో మీటర్ల దూరంలో నిర్మించిన దైవాన్ని పూజలు పూజలు జరిపిన అనంతరం గుర్రాలపై పరుగు పందెం నిర్వహిస్తారు. గెలుపొందిన వారిని ఊరేగించుతారు. ఊరేగింపులో గ్రామస్తులు సైనికుల వేషధారణ,ఆయుదాలతో విజేతను అనుసరించడం కూడా ఈ ఉత్సవంలో ప్రత్యేకమైన ఆచార సంప్రదాయంగా కనబడుతుంది.

**1.కర్నూలు జిల్లాలో వెల్లివిరిసిన నాగరిక సంస్కృతి:-** ద్రవిడ సంస్కృతిలో నాగరక మార్పులకు అనేక ఆనవాళ్ళను పరిశోదకులు కనుగొన్నారు. హరప్పా, మొహంజదారో నాగరికతల కన్నా ముందే తుయభద్ర నది లోయ ప్రాంతములో వెల్లివిరిసిన గొప్ప నాగరికత, కేతవరం కొండల్లో ఎర్రటి వర్ణంతో రాతలు, చిత్రించిన బొమ్మలు లిపి, బొమ్మలు క్రీ.పూ 8 వేల సంవత్సరాల నాటి ద్రవిడ నాగరికతకు చెందినది. అని పురావస్తుశాఖ నిర్ధారించిందని 1975లో కర్నూలు జిల్లా కలెక్టర్ కాశీ పాండ్యన్ "ది హిడెన్ హెరిటేజ్" పుస్తకంలో ప్రచురించాడు. పరిశోధనల్లోని ద్రవిడుల చిత్ర లిప్ సంకేతాలుగా ద్రవిడ నాట్యభంగినులు,కప్ప శస్త్ర చికిత్సను తెలిపేవిగా భయట పడ్డాయి.10వేల ఏళ్లనాటి క్రితమే ఆదిమానవుల సంచారము చేసినట్లుగా వారి జీవిత విశేషాలు,ఆచార వ్యవహారాలు,లిపి,వర్ణించిన చిత్రాల ఆనవాళ్ళు కేతవరంలో బయటపడ్డాయి. లభించిన ఆనవాళ్లును దశాబ్దాల కాలం పాటు నిర్లక్ష్యం చేయడంలో అని నేడు చెరిగిపోతున్నవి. ఈ నాగరికత సంస్కృతి చిహ్నాలు కాలక్రమంలో కనుమరగవ్వకుండా,

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:10(4), October, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

చెరిగిపోకుండా, ద్రవిడ నాగరిక సంస్కృతిని కాపాడాల్సిన బాధ్యతం ప్రభుత్వాలు, పురావస్తు శాఖలు తీసుకుంటే ద్రవిడ కుటుంబాల చారిత్రక సంస్కృతి బ్రతుకుతుంది. ప్రముఖ చరిత్రకారుడు ఎం.వి.కృష్ణమూర్తి 'ప్రాచీన మానవుల అవశేషాలకు సంబంధించి కర్నూలు జిల్లా ఒక భాండాగారము వంటిది' అని ఆంధ్రప్రదేశ్ చరిత్ర పుస్తకంలోప్రచురించడం వలన ప్రసిద్ధ చరిత్ర కారుడు మరియాండి ఇక్కడ అనేక పరిశోధనలు చేశాడు.

**2.కర్నూలు జిల్లాలో ఆహారం, వ్యవసాయం,ఆహారం పంటలు :-** కర్నూలు జిల్లా ప్రాంతం భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా గట్టి రాతితో కూడిన నేల భూభాగములు, జిల్లా మొత్తం వర్షాల మీద ఆధారపడి వ్యవసాయం చేసే ప్రాంతం.నైరుతి ఋతుపవనాల ద్వారా వర్షం పడటంతో ఇవే వ్యవసాయానికి ఆధారం,అత్యధికులు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తుండటం వలన రాజుల కాలాల్లో చెరువులు తవించారు. నేడు కరువులు ఏర్పడటంతో చెరువు పూడికతో నిండిపోయి నిరుపయోగం ఉన్నాయి. జిల్లా మొత్తం డెబ్బై శాతం సాగుభూమే ఉండటం వలన రైతులు వ్యవసాయ నీటి పారుదల కోసం బావులు, బోర్లు చెరువులపై ఆధార పడుతున్నారు. కొంత భూభాగానికి మాత్రం తుంగభద్ర, నది జలాలు, కె.సి. కెనాల్ ద్వారా నీటి పారుదల జరుగుతుంది. ఇవే కాకుండా గాజులదిన్నె ప్రాజెక్టు, వరదరాజు స్వామి ప్రాజెక్టు, తెలుగు గంగా ప్రోజెక్టు, పులికనుమ ప్రాజెక్టు, గురురాఘుపేంద్ర, ప్రాజెక్టులు వ్యవసాయ నీటి పారుదల సౌకర్యాలు ఉన్నప్పటికి ప్రకృతి వైపరిత్యాల వలన నీరందడం లేదు.ముఖ్యంగా వ్యవసాయం ఆధారంగా పండించే పంట ఉత్పత్తులల్లో వేరుశనగ, పత్తి, జొన్న, సజ్జలు, కొఱ్ఱలు, ఉలవలు, కందులు, రాగులు, మిరప, వాము, శనగలు, ఉల్లి, టమోట, ధనియాలు, మామిడి, పొగాకు, మొక్క జొన్న మొదలగు పంటలు, ఆకు కూరల్లో పాలకూర, గోంగూర, పులుగూర, చిరకూర, మెంతం కూర, కొత్తమీర వంటి ఆకుకూర పంటలు.కర్నూలు జిల్లాలో ఆహారపు పద్ధతుల్లో మిగిలిన జిల్లాల కంటే కాస్తా భిన్నంగా ఉంటుంది. ఒక అనంతపురం జిల్లా మినహాయిస్తే ముఖ్యంగా కర్నూలు ప్రాంతంలో వంటల్లో కారం, ఉప్పులు చేతివాటం ఉంటుంది. ప్రత్యేకమైన ఆహారంగా బొరుగులు(మరమరాలు)తో చేసే 'వగ్గాని' ప్రత్యేకమైనది. దీనిని నంద్యాల ప్రాంతంలో బొరుగులు చిత్రన్నం అని, కర్నూలు ప్రాంతంలో బొరుగుల తాలింపు అని, ఆదోని ప్రాంతంలో 'వగ్గాని' అని పిలుస్తారు. నీటి పారుదల సౌలభ్యం లేక పోవడం వలన పాడి పరిశ్రమ లేక పాలు, పెరుగు, నెయ్యి, మజ్జిగ వంటి వాటికి నేడు పాట ఉత్పత్తి కేంద్రాలపై ఆధార పడాల్సిందే. వ్యవసాయంలో కూడా గత పది సంవత్సరాల నుండి యంత్రాలపైన ఆధారపడి సేద్యం చేయడమే విధిగా మారిపోయింది. దీనితో సాంప్రదాయకమైన పద్ధతులు, జీవన విధానంల ద్రవిడ సంస్కృతుల నుండి చేజారి పోతున్నాయి.

**3.కర్నూలు జిల్లాలో తొలి ప్రజా ప్రతినిధులు:-** ఒక నిర్దిష్ట భౌగోళిక ప్రాంతంలో జీవిస్తున్న ప్రజా సమూహానికి నాయకుడుగా ఎన్నుకోవడం మన రాజ్యాంగం ప్రకారంగా మన దేశ రాజకీయ సాంప్రదాయం. ప్రజల కోసం, ప్రజా పరిపాలన కోసం ప్రజాప్రతి నిధులుగా ప్రజా సేవలందించి రాజకీయ సంస్కృతికి పెద్దపీట వేశారు.1953 అక్టోబర్ 1న కర్నూలు రాజధానిగా మద్రాసు రాష్ట్రం నుండి విడిపోయి ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత ఆంధ్రరాష్ట్ర మంత్రి వర్గంలో దామోదరం సంజీవయ్య, సి.పి.తిమ్మారెడ్డిలు నియమితులయ్యారు.1952లో దేశంతో తొలి సార్వత్రిక ఎన్నికలు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో జరిగితే తొలిసారిగా శాసన సభ ఆదోని నుంచి స్వతంత్ర అభ్యర్థిగా హెచ్.రామలింగారెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి టి.ముల్లయ్య ఎంపికలతో కర్నూలు జిల్లా రాజకీయ ప్రసావనం మొదలైంది. కర్నూలు నుండి దామోదం సంజీవయ్య ఎన్.శంకరరెడ్డిలు ఎంపికయ్యారు.డోన్ నియోజక వర్గం నుండి


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:10(4), October, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

స్వతంత్ర అభ్యర్థి కె.వెంకట శెట్టి, కోవెలకుంట్ల నుండి యం.వి.సుబ్బారెడ్డి, నందిమాట్కూరు నుండి సి.పి.పి.అభ్యర్థిగా సి.పుల్లారెడ్డి, నంద్యాల నుండి ముల్లు సుబ్బారెడ్డిలు శాసన సభకు ఎన్ని కయ్యారు. లోక్ సభలోకి శేషగిరిరావు, హెచ్.సీతారామిరెడ్డిలు పార్లమెంట్ సభ్యులుగా రాజకీయ జీవితాలకు అడుగులు వేశారు.1955లో జరిగిన ఎన్నికల్లో ఆలూరు నుండి రామలింగారెడ్డి, ఆదోని నుండి జి. భూషన్న, ఎమ్మిగనూరు నుండి కోట్ల విజయ బాస్కర్ రెడ్డి, దామోదర్ సంజీనయ్యలు ఎంపికయ్యారు. వీరితో పాటు ఎం.ఏ. ఖాన్, పత్తికొండ నుండి హనుమంత రెడ్డి, శిరువెళ్ళ నుండి సి.పి. తిమ్మారెడ్డి,కోసిగి నుండి పి.జి. తమ్మయ్య శెట్టి, నందికొట్కూరు నుండి ఏసురా అ అయ్యపురెడ్డి, ఎం.కే. లింగం, నంద్యాల నుండి జి. రామిరెడ్డిలు ఎన్నికై కర్నూలు జిల్లా రాజకీయ ప్రస్తావనానికి మార్గదర్శకులైనారు.ప్రస్తుతమున్న రాజకీయాలు అనేవి తమ స్వంత ప్రయోజనాలకే గద్దె నెక్కు తున్నారు కానీ ఏకోణాన రాజకీయ సంస్కృతిని నిలుపలేక పోతున్నారనేది వాస్తవం.

**4.కర్నూలు జిల్లాలో కళాసంస్కృతి:.** భారతల దేశం శిల్పకళా సంస్కృతికి నిలయం.భారతీయశిల్ప కళకు నిండైన రూపాన్ని తెచ్చిన శిల్పకళాకారులు ఎంతో మంది ఉన్నారు. కర్నూలు జిల్లాలో అళ్లగడ్డ పట్టణం అపురూపమైన శిల్పాల తయారికి ప్రసిద్ధి చెందినది. ఇక్కడి శిల్పకళా కారులు చెక్కిన శిల్పాలు తెలుగు రాష్ట్రాలలో నలుమూలలే కాకుండా ఇతర రాష్ట్రాలలో ప్రముఖ దేవాలయాల్లో కూడా వీరి కళారూపం ప్రతిష్ఠించబడినది. పాశ్చాత్య దేశాలలో ప్రముఖ నగరాలలో పీటర్ బర్గ్, న్యూయార్క్లలో ఉన్న దేవలయాల్లోని హైందవధర్మ శాస్త్ర బద్ధంగా వివిధ దేవలయాల్లో వేంకటేశ్వరస్వామి. వినాయక, పద్మావతి, శివుడు, పార్వతి, నవగ్రహ విగ్రహాలు చెక్కి, గణపతి దేవాలయ నిర్మాణంలో పదేళ్లపాటు తమ శిల్పకళా రూపకంలో పాలుపంచుకొని తెలుగు వారి ప్రఖ్యాతను చాటి చెప్పిన శ్రీ విరాచారిశిష్యబృందం కర్నూలు జిల్లా వాసులే.శిల్పకళా వృత్తిలో కర్నూలు జిల్లా కళాకారులది శతాబ్దాల చరిత్ర ఉంది. కులమతాలకు అతీతంగా పలు శిల్పకలను చెక్కి వృత్తిలో ఉపాధిని పొంది ప్రపంచ ప్రఖ్యాతిని గడించారు. అళ్లగడ్డ పట్టణంలో కర్నూలుజిల్లాలో చిత్తూరు జాతీయ రోడ్డు పక్కన, నంద్యాలలో శిల్పకళానగర్ అనే ప్రాంతంగా ఏర్పడింది అంటే తెలుస్తుంది శిల్పకళా కారులకి వారి వృత్తిపై ఉన్న మమకారం, శిల్పకళకు ఉన్న గొప్పతం ఏమిటో స్పష్టమవుతుంది. శిల్పకళను వారసత్వంగా స్వీకరించిన వారిలో ప్రపథమంగా 1950లో దురుగడ్డ బాలవీరాచారి, ఆయన సోదరులు వీరభద్రాచారి, పోతులూరయ్య ఆచార్యులు, రామకృష్ణమాచార్యులు వీరి కుటుంబ సభ్యులల్లో జగదీశ్వరాచారి, బాలమురళీ ఆచారి, బాల సుబ్రమహణ్యమాచారి, డి. జయకృష్ణమాచారులు శిల్పకళా కారులుగా కర్నూలు జిల్లా సంస్కృతి సంపదకు వెలకట్టలేని రూపాలుగా నిలిచారు,ద్రవిడ భాషా సంస్కృతిలో అత్యంత సౌందర్య వంతమైన కళా రూపకం శిల్పం. ద్రవిడుల సంస్కృతిలో శిల్ప సంస్కృతి అత్యంత నిష్ఠతో కూడిన వృత్తి.ద్రవిడ సంస్కృతిలో ఈ శిల్పకళా సంస్కృతి రానున్న రోజుల్లో చిరస్థాయిగా నిలవాలన్న కళాకారులను ఈ సాంకేతిక ప్రపంచీకరణలో రక్షించుకోవలసి అవసరం ఎంతైనా ఉంది. దాని కోసం మన వంతుగా సమాజం, ప్రభుత్వాలు, వారికి సహాయ సహకారాలును అందించాల్సి ఉంది.

**5.కర్నూలు జిల్లా సంగీత సంస్కృతి:-** సంగీత విద్యాంసులలో ప్రముఖమైన వారు త్యాగరాజు. వారి పూర్వీకులు కర్నూలు జిల్లాలో ఒకప్పుడు అంతర్భాగమయిన గిద్దలూరు ప్రాంతంలో కాకర్ల గ్రామంలో జీవించారు. మరోవైపున కంభంలో శ్యామశాస్త్రి పూర్వీకులు ఉండేవారనే ప్రతీతి ఉండటం వలన రాయలసీమ ప్రాంతానికంతటికి ఏకైక ప్రభుత్వ సంగీత కళాశాల కర్నూలులోనే

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:10(4), October, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

ఉంది. సంగీతంలో సంగీత విద్వాంసుడిగా పద్మభూషణ్ అవార్డు పొందిన శ్రీపాద పినాకపాణి కర్నూలు జిల్లా వారవ్వడంతో సంగీత సంస్కృతికి కర్నూలు జిల్లా ప్రసిద్ధి చెందినది.1984లో రాష్ట్రపతి జ్ఞాని జైల్ సింగ్ చేతుల మీదు గా పద్మభూషణ్ పురస్కారాన్ని అందుకున్న సంగీత గురువు శ్రీపాద పినాకపాణి.పాటల ప్రపంచంలోని సంగీత దిగ్గజం కోటి దగ్గర 6 సంవత్సరాలు సహాయం సంగీత దర్శకులుగా శిక్షణ పొంది 23 దారావాహికలకు సంగీత దర్శకత్వం వహించారు. బనగానపల్లెకు చెందిన పాటల దర్శకుడు ఖుద్దూస్. హైదరాబాద్లో జంద్యాల వారి పాటల పోటీలో తొలి అడుగు వేసి, అంచెలంచెలుగా ఎదిగి సంగీత దర్శకుడుగా నిలిచాడు. తన సంగీత ప్రపంచీక ప్రయాణంలో ఈ టీవీలో ఎగిరే పావురమా సీరియల్ కి సంగీత దర్శకత్వం వహించి నంది పురస్కారం అందుకున్నాడు.కర్నూలు తెలుగు కళా సమితి విశిష్ట సంగీత పురస్కార గ్రహీత నంద్యాల పట్టణ వాస్తవ్యులు రమణయ్య. ఈయన గత 30 సంవత్సరాల నుండి విద్యార్థులకు సంగీతాన్ని నేర్పిస్తున్నాడు. సంగీత కళలో మృదంగం, తబలా, డోలు, హార్మోనియం,ఫ్లూట్, సితార, తంబూర, వయోలిన్, నాదస్వరం, చిత్రవీణ, వేణువులపై ప్రావీణ్యమును సంపాదించారు. ఆధునిక సాంకేతిక పరికరాలైన కీబోర్డు రిథమ్ ప్యాడ్, గిటారు వంటి సంగీత వాయిద్యాలపైన శిక్షణను ఇస్తున్నారు. సంగీతం మీద ప్రేమతో విద్వాంసురాలైన మీనాక్షమ్మ వద్ద వయోలిన్ నేర్చుకున్నాడు. సంగీత సేవలో తరిస్తూ రాష్ట్ర స్థాయి పురస్కారాలను, సత్కారాలను అందుకుని సంగీత సరస్వతికి పుత్రుడుగా పేరును గడించాడు.సంప్రదాయ నృత్య కళల్లో భరతనాట్యము, కూచిపూడిలో ప్రావీణ్యం సంపాదించి,ముస్లిం కుటుంబానికి చెందినా అడ్డంకులు ఎదురైనా అందరిని ఒప్పించి, పట్టుదలతో నాట్యాచారుడిగా ఎదిగి, అనేక రకాలైన రాష్ట్రీయ నృత్య ప్రదర్శనల్లో భరతనాట్యం, కూచిపూడి ప్రదర్శనలు చేసి ఎమ్మిగనూరు పట్టణానికి పేరు ప్రఖ్యాతులను తీసుకుని రావడమే కాకుండా 2005లో కూచి పూడి నృత్యనికేతన్ సంస్థను స్థాపించి సంగీత కళకు జీవం పోశాడు.

**6.కర్నూలు జిల్లా - ప్రాజెక్టులు :-** ప్రాంతీయంగా ఉండే పెద్ద ప్రాజెక్టులలో ముఖ్యమైనది శ్రీశైలం ప్రాజెక్టు-1963లో భారతప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చేతుల మీదుగా 1984 లో ప్రారంభించబడి. ప్రాజెక్టు కుడికాలున ద్వారా కర్నూలు,కడప జిల్లాలలో 76,900 హెక్టార్లల నీటిని అందించడంతో పాటు 400 మెగావాట్ల విద్యుదుత్పతి సామర్థ్యంతో జిల్లావు అతి పెద్ది ప్రాంతీయ వారసత్వ సంపద. మరొకటి బనగానపల్లె నియోజక వర్గంలో రిజర్వాయర్ను పాలేరు, గొల్లలేరు, ఎమ్మరాజం చేరువులను కలిపి, 100 కోట్లతో నిర్మించబడినది. కడప, చిత్తూరు, నెల్లూరు జిల్లాలతో కలుపుకి 17,201 ఏకరాల సాగునీరు, 640 గ్రామాలలో 20 లక్షల మందికి మంచి నీటి దాహార్తిని తీర్చడం కోసం నిర్మించబడిన ప్రాజెక్టు,తరువాత రామలసీమ సాగునీటిని, చెన్నైకు తాగునీటిని అందించే అతిముఖ్యమైన ప్రాజెక్టు పోతిరెడ్డి పాడు ప్రాజెక్టు,శ్రీశైలం ప్రాజెక్టు బ్యాక్వాటర్ కోసం నిర్మించబడినది. 44 వేల క్యూసెక్కుల నీటితో తెలుగు గంగ, గాలేరు నగరి, వెలుగోడు, అవుకు, గోరుకల్లు, సోమశిల, కె.సి. కాల్వలకు నీటిని తీసుకెళ్లే ప్రధాన ప్రాజెక్టు ఇది. కర్నూలుజిల్లా పశ్చిమ ప్రాంతంలో తుంగభద్ర నదికి ఉపనదిమైన హంద్రినదిపై కోడుమూరు నియోజక వర్గంలో గాజులదిన్నె గ్రామ సమీపంలో ఈ ప్రాజెక్టు నిర్మాణం జరిగింది. 5.25 టి.ఎం.సీల నీటి సామర్ధ్యంతో కోడుమూరు, గోనెగండ్ల,నెబ్బలి,డోన్ క్రిష్ణగిరి మండ పంట పొలాలన ప్రజల దాహార్తి కోసం 32,500 ఎకరాల రబి పంట సాగు లక్ష్యంతో ఈ ప్రాజెక్టు నిర్మించబడింది. ఆత్మకూరు వెలుగోడులో నిర్మించబడి ఆవుకు రిజర్వాయర్ బ్యాక్ వాటర్ ప్రాజెక్టు. ఇది 12 టి.యం.సి.ల నీటిని పంట పొలాలకు,కడప,చిత్తూరు జిల్లా వారికి దాహార్థిని తీర్చే ఉద్దేశ్యంతో నిర్మించబడింది. రాయలసీమ ప్రాంత ప్రజలకు వర

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:14, Issue:10(4), October, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

ప్రదాయిని హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు. కర్నూలు, అనంతపురం,చిత్తూరు జిల్లా తాగునీరు, సాగునీటి కోసం 130 గ్రాము ప్రజలకు తాగునీరు, 198,000 ఎకరాల సాగునీటిని అందించే ప్రాజెక్టు 13వ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ ముఖ్యమంత్రి చేతుల మీదుగా 2013లో ప్రారంభమై జాతికి అంకితమైనది.

**7.వన్యప్రాణులు:-** కర్నూలు జిల్లా, మిడుతూరు మండల పరిధిలో రోళ్ళపాడు. గ్రామంలో 937 హెక్టార్ల విస్తీర్ణంలో అభయారణ్యంలో గ్రేట్ ఇండియన్ బస్టర్డ్ బట్టమేక పక్షికి ఆవాస ప్రాంతం. ఈ పక్షులు 10-15 వరకు మాత్రమే ఉన్నాయి. ఇవి 1 మీటరు ఎత్తుతో 12 నుండి 15 కిలోల బరువుతో మెడ పొట్ట బాగం తెల్లగా,వీపు గోదుమ రంగులో ఉండటం దేవి ప్రత్యేకత.ఇది ఎక్కువుగా నేల మీదే తిరుగుతుంది, నలుపు, తెలుపు ఈకలతో మెడలో రత్నాల హారం అలంకరించినట్లుగా, తలపై టోపీవలె ఉంటుంది. ఇవి సంవత్సరానికి ఒక గుడ్డు మాత్రమే పెడుతుంది. ఆడపక్షే, మగదాని కంటే పెద్దగా ఉంటుంది. వీటితో పాటు సార్పలు, తోడేళ్లు, నక్కలు, పిచ్చుకలు, ఉడుములు, జింకలు, రకరకాల పక్షులు ఈ జిల్లా వన్యప్రాణలుగా ఉన్నాయి.కొండలు చిన్న చిన్న అడవులు ఉండటం వలన అడవి పందులు, ముళ్లపందులు, కుందేళ్ల కొన్ని చోట్ల పులులు, గబ్బిలాలు, కొంగలు, గిజిగాడు, వంటి వన్యప్రాణులు తారసపడతాయి.

**ముగింపు:-** రాయలసీమ జిల్లా ముఖ ద్వారంగా కర్నూలు జిల్లా చారిత్రకమైన సంస్కృతి కలిగిన ప్రాంతం, ద్రవిడ భాషా కుటుంబంలో ద్రవిడ భాష సంస్కృత సంప్రదాయాలను ఆకళింపు చేసుకొని,చారిత్రక అంశాలను,ద్రవిడ భాష కుటుంబం లో తెలుగుభాషను సంస్కృతిని,సాంప్రదాయాలను విస్మరించకుండా నేటికీ పాటిస్తూ,ముందు తరాలకు అందిస్తూ, అభివృద్ధికి మార్గదర్శకంగా, ప్రపంచీకరణలో ఎక్కడా తమ సంస్కృతి లక్ష్యాలను కనుమరుగవ కుండా టెక్నాలజీ ప్రపంచంలోకి ప్రవేశించి, ద్రవిడ్ భాష కుటుంబాన్ని,తెలుగు భాషా ప్రాంతం నుండి చరిత్రతో పాటు,సంస్కృతి మార్గాలను రక్షించుకుంటూ కొత్త వాటికి స్థానం కల్పిస్తూ మార్పు చెందడమే ముందు తరాలకు అందించే గొప్ప సంస్కృతి.

**ఆధార గ్రంథాలు:-**

1. ***ఆంధ్ర సర్వస్వము*** - మాగంటి బాపినీడు - విశాలాంధ్ర పబ్లిషర్సు-మద్రాసు -1943
2. ***ఆంధ్రప్రదేశ్-వ్యవసాయ క్రాంతి*** -సంక్రాంతి సంచిక-ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమాచార ప్రజా సంబంధాల శాఖ - హైదరాబాద్- 1964
3. ***తెలుగులో పరిశోధన***-దేవులపల్లి రామానుజరావు,జి.వి.సుబ్రహ్మణ్యం-ఆంధ్రప్రదేశ్ తెలుగు అకాడమి - హైదరాబాదు - 1983
4. ***తెలుగు మాండలికాలు- కర్నూలు జిల్లా*** - డా. బూదరాజు రాధాకృష్ణ- తెలుగు అకాడమి - హైదరాబాదు - 1984
5. ***ఆంధ్రప్రదేశ్ దర్శిని*** - వై.వి. కృష్ణారావు, డా. ఏటుకూరి ప్రసాద్-విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్- హైదరాబాదు - 1998
6. ***కర్నూలు జిల్లా సంస్కృతి విశేషాలు***- జె.యస్.ఆర్.కె. శర్మ, వై.యస్.-శ్యామసుందర శాస్త్రి -ప్రాచీన సాహిత్య పరిషత్- కర్నూలు - 1997.
7. ***కర్నూలు జిల్లా చరిత్ర*** - డా. ఎం. హరికిషన్-2012
8. ***మన కర్నూలు జిల్లా*** - కొప్పులు గోపాల్ రెడ్డి- మహాత్మ ప్రెస్ - కర్నూలు - 2014
9. ***కృష్ణా తీరం - చరిత్ర సంస్కృతి - సమాజం*** - డా.జి.వి.పూర్ణచందు - ఆంధ్రప్రదేశ్ భాషా సంస్కృతి శాఖ-విజయవాడ - 2016